కథానిక :

# చేదు నిజం

వి. దండాయుధపాణి

మా శాస్త్రి చెపుతూ వుండేవాడు–

"ఒరే, చేస్తే ఏ. సి లో ప్రయాణం చెయ్యాలిరా" అని. వాడి మాటమీద నమ్మకంతో ఒకసారి ప్రయాణం చెయ్యాలిసివస్తే అట్లాగే చేసాను. దాని ఫలితమే యిదంతాను.

స్టేషనులోకి బండి వచ్చింది. బెడ్డింగు ఒకటి పెట్టెలో పెట్టించి నేనూ ఎక్కాను–

ఎవ్వరూ లేరు– ఇద్దరు తప్ప.

ఆ యిద్దరిలో ఓ వ్యక్తి, కొన్ని నిముషాలు ఆమె వైపే చూసేటట్లు చేసింది. అసలు నారు వనితల వీక్షణాలు అందుకోవటం గాని తిరిగి ఇవ్వటంగానీ చేత కాదని మా బృందం ఏనాడో తీర్మానించింది. కానీ ఆ క్షణం మాత్రం అట్లాంటిది కాదు. నేను ఆ చిన్నదాని మొఖులు చూసాను. ఆమెను చూసాను.

ఇప్పుడు కూర్చుని ఆలోచించితే 'అంత అందమైందేమీ కాదు!' అని అనిపించినా– ఆ క్షణంలో మాత్రం ఏ. సీ. లో కాదు ఏ ఇంద్ర లోకంలోనో వున్నాననుకున్నాను.

ఆమె మామూలుగా చూసింది నా వంక.

వెంటనే ఆ ప్రక్కన వేరే సీటుమీద వున్న వ్యక్తిమీదకు నా దృష్టి పోయింది. ఆయన నా వంకే చూస్తున్నాడు. బట్టతల కనిపించకుండా దువ్వుకున్న క్రాపు. ఉల్లి పొరలాంటి లాల్చీ అట్లాంటిదే ఒక పంచ ధరించాడు సరే, ఈయన ఎవరో చాలా పెద్ద మనిషనుకున్నాను. అలా అనిపించిందో లేదో– ఇదేమిటి ఇంద్ర లోకంలో యముడెందుకున్నాడు అని అనుమానం వేసింది. ఇదంతా జరిగిన తరువాత 'సభ్యత' గుర్తుకువచ్చి నా సీట్లో కూర్చున్నాను– కూర్చుంటూ ఆమెవంక చూచాను. అనవసరంగా అటు ఇటు కూర్చునే కదిలింది. ఎలాగైతే నేం రైలూ కదిలింది.

ఏదో పుస్తకం తీసి చదవబోయాను, కానీ ఆదేమన్నా బుర్రలోకి ఎక్కితేనా? మధ్య మధ్యలో తలయెత్తకుండగానే ఆమెవైపు చూస్తేగానీ ఉండలేకపోతున్నాను. ఆ పక్కన ఉన్న పెద్దమనిషి (గారు) నావంక చూస్తున్నట్లు అనుమానం కలగగానే నాముఖం పుస్తకంలోకి పోయేది.

అయినా వీళ్ళిద్దరకు సంబంధం వుందా లేక నాలాగానే వీళ్ళు సింగిల్ గా పోతున్నారా అని ఒక సంశయం పుట్టింది. అసలా ఆలోచన ఎందుకు వచ్చిందో పూర్తిగా తెలియటం లేదు. తీక్షణంగా ఆలోచించితే భయం వేసింది. సందేహం ఎలా నివృత్తి చేసుకోవాలో అర్థం కావటం లేదు. 'ఆఁ కొంచెం సేపాగితే దానంతటదే తేలిపోతుంది' అని నన్ను నేను సమాధాన పరుచుకుని మళ్ళీ పుస్తకం చదవటానికి ఉపక్రమించాను. కానీ అదేదో తెలియని కారణంగా బుర్రలోకి ఎక్కటం అసంభవమనిపించింది. పుస్తకం మూసి ప్రక్కన పెట్టి కూర్చుండిపోయాను.

ఆ పెద్దమనిషి 'ఫెమినా' చదువుతున్నాడో లేక బొమ్మలు చూస్తున్నాడో తెలియదుగానీ తిరగేస్తున్నాడు.

మళ్ళీ ఆమెవైపు పరీక్షగా చూడటానికి ప్రయత్నించాను. రెపరెపలాడుతూ చెలాకీగా ఉండటానికి ప్రయత్నించే కళ్ళు మొహంలో ఒక సన్నటి గొలుసు. తళుక్కున మెరుస్తున్న ఎర్రటి సన్నటిబొట్టు. ఒంటి సొంపులను బయటపెడుతున్నట్లుగావున్న నీలిరంగు వెల్వెట్ జాకెట్ లేత గులాబిరంగు, ఖరీదయిన సిల్కు చీర, ఎర్రటి గాజులు రెండు కుడిచేతికి రెండవచేతికి గాజుల్లే కనిపించే వాచీ రంగువేసిన ఎర్రటిగోళ్ళు, బంగారు రంగు స్లిప్పర్స్ కలసి ఆమెను అంతసేపు పరీక్షించేట్లు చేసినాయి. వయసు 'ఇంత' అని నిర్ణయించుకుంటానికి యిష్టంలేక 'మంచి వయస్సే' అని అనుకున్నాను. ఆమె నలా చూస్తూన్నకొద్దీ– వీరిద్దరి నడుమ సంబంధం వుండదు, సింగిల్ గానే పోతున్నారు అని తెలిసినట్లనిపించింది. అయినా ధృవపరుచుకొనేందుకు ఏదో ఒక స్టేషను రావాలి. అప్పుడెట్లాగు తేలిపోతుందనుకుంటూ ధైర్యంగానూ, ఉత్సాహంగాను మళ్ళీ పుస్తకం తీసాను. పుస్తకం ఇన్నిసార్లు మూసితీసి చూస్తున్నందుకు 'ఆమె' ఏమనుకుంటుందో ఇక ఏమన్నా పుస్తకం మూసకూడదనుకున్నాను.

పెద్ద మనిషి చూస్తున్న బొమ్మల పుస్తకం ప్రక్కనుంచి, సిగరెట్ కేసు తీసి, దానిలోంచి ఒక చుట్టతీసి దాని కొసను ము

(తరువాయి 16 వ పేజి)

# చేదు నిజం

(13 వ పేజి తరువాయి)

★

పళ్ళతో వొక్కి పుట్టించినట్టుగా ఒకదమ్ము లాగి చిన్న నేస్తం బయటకు వదిలి అటూ యిటూ సర్దుకుని సుఖంగా కూర్చుంటామని ప్రయత్నించి తాపీగా పక్కన ఉన్న ఆమె వైపు తన దృష్టి సారించాడు. ఆమె బద్ధకంగా నీలువు విదిలించి తన సోమరితనం నటించింది.

ఆయన గారు గంభీరంగా ముఖం పెట్టి పక్కన నా వంక చూసి కళ్లు చిట్లించాడు; నేనికంతా గమనించనట్లు సాధ్యమైనంతవరకు నటించి 'పాపం విధీ! చూస్తే పీడు ఆ చిన్న దానికి ఏదో అయ్యే వుంటాడ'ని స్వగతం చెప్పుకుని, మరింత తీక్షణంగా చదువుతున్నట్లు చూస్తున్నాను.

ఎలాగయితేనేం స్టేషను వచ్చింది అప్పుడు నా స్థితి వర్ణనాతీతం. వెయిటర్ వచ్చాడు.

పెద్దమనిషి గారు– రెండు ఆపిల్స్ తీసుకున్నారు, కాఫీతాగారు– బిల్లు చెల్లించారు.

ఆమె పెదవి కదలి కదలకుండా 'కాఫీ' అంది– వెయిటర్‌తో. నేను వీణ ఎప్పుడూ వినలేదు. వింటే ఎలా అనిపించేదో అతి సుకుమారంగా కాఫీ త్రాగి, వ్యానిటీబాగ్ తీసి కాఫీ ఖరీదు ప్లేటులో వుంచింది.

నా మనసు నరుగులతో ఉరకలేసింది. పొగలు గక్కుతున్న కాఫీ రెండు గుటకలగా తాగేశాను– నాలిక చుర్రుమంది, మరి కాస్త హుషారెక్కింది.

ఇలస్ట్రేటెడ్ వీక్లీ కొన్నాను. బొమ్మలు చూస్తూ తిరగేసాను. బుచ్చిబాబు కథవుంది పరవాలేదు తెలుగు కథకులకు మంచి ప్రచారం వస్తోంది. ఎటుటో ఉద్యోగంలో పడిన తరువాత పీ.యూ.సి శ్రద్ధ తగ్గిపోయింది. పెళ్ళయితే యింకా ఏమైపోతాయో. పెళ్ళంటే అమ్మ మాటలు గుర్తుకు వచ్చాయి. యింకా పెళ్ళిచేసుకోలేదనే అమ్మ బాధంతా. ఎప్పుడన్నా అమ్మ నిలదీసి అడిగేస్తుంది. అలాగే చేస్తాను లెమ్మని కొంతకాలం గడిపినా తుంది.

అమ్మా నాన్నా అనుకున్నట్లు పెళ్ళి చిన్నతనంలో జరిగితే సరళతోనే జరిగిపోయేది. సరళ యిప్పుడెలాగుంటుందో, ఎదురుగా వున్న ఆమెల్లే వుంటుందా అంతకంటే బాగుంటుందా! రెండూ కాదు– నలుగురు పిల్లల్ని కని ఆపసోపాలు పడుతూ సంసారం ఈదుతూ బాగా లావెక్కుంటుంది. హైస్కూలు రోజుల్లో అనుకుంటు ఉండే ఇష్టాలు

ఏదో ఒకటే ఆలోచనలు వస్తున్నాయి. రైల్లో కూర్చుంటే తుదీ మొదలూ లేని ఆలోచనలు వస్తాయేమో. అయినా ఒంటరిగా ప్రయాణం చెయ్యకూడదు. ప్రయాణాన్ని గురించి కాకుండా యింకొంచెం లోతుగా ఆలోచిస్తే ఒంటరితనం భయంకరంగా నేవుంది. ఒంటరితనం అంటే 'ఇది' అని చెప్పటం కూడా కష్టం. మనిషి సంఘంలో ఉన్నంతవరకూ ఒంటరిగా వున్నట్లు ఎందుకనిపించుతుంది; అప్పుడప్పుడూ– ఏమో!

అలా ఎంతసేపు ఆలోచించినా ఏ కొసకూ చేరక బద్ధకం వేసి బెడ్డింగు పరచి పడుకున్నాను. అయిదు నిముషాలు నిద్రకు ప్రయత్నించాను– ఈ లోపుగా అమ్మ చెప్పినట్లు త్వరలో పెళ్ళిచేసుకోవడం మంచిదనిపించింది. ఆ ఆలోచన రాగానే నాలో నేను కలవరపడిపోయాను. ఎన్నడూ లేనిది ఈ రైలు బండిలో యిటువంటి ఆలోచనలు వస్తున్నాయేమిటా అని ఆశ్చర్యం వేసింది. బహుశః ఎ. సి మహాత్మ్యమో!

రైలు కుదుపు ఉయ్యాలలూపుతోంది. ప్రయాణం చేసేటప్పుడు నిద్రపడుతుంది. అది ఇంటిలో పడుకున్నడు పట్టే నిద్ర మాదిరి కాదు. గాఢ నిద్రా కాదు నిద్రలేకానూ పోదు– అదొక వంటి నిద్ర. ఆ నిద్రలో కూడా కలలొస్తాయి.

అమ్మ అంటోంది—"నువ్వుకూడా ఒక ఇంటివాడవయితే నా కుచూచే యోగ్యత లేదా, ఏరా" కొంచెం ఘాటుగావుంది ఈ రోజు ప్రస్తావన. "నీకేం లోటని యిప్పుడు పెళ్ళిచేసుకోవు? ఎన్నాళ్లని నీకు నేను జేసి పెట్టే ఓపిక వుంటుంది...ఇవాళ సాయంకాలం పెద్దమామయ్య మాధవాపురం నుండి సంబంధం తీసుకొస్తానన్నాడు, నువ్వు ఎక్కడకూ పోక, ఈ సారయినా ఒకదో వరు చేరా నాయనా" అమ్మ ధోరణిలో తీవ్రత కొంచెం తగ్గింది అదే సమయమనుకుని "సరేలే అలాగే కానీ" అన్నాను "ఎన్నాళ్లకన్నావురా నాయనా ఈ ముక్క" అంటూ గబగబా వంటింటివైపు వెళ్లింది.

నా ముందర చాపమీద ఒక చిన్నది కూర్చుంది నా పక్కన కుర్చీల్లో ఎవ్వరో కూర్చున్నారు. నేనా చిన్నదాన్ని చూసాను అచ్చంగా ఎక్కడో ఎప్పుడో చూసినట్లుంది. గోళ్లకు రంగు వేసుకున్నట్లుగా ఎర్రగా వున్నాయి.

పెళ్లయిందో ఏమో; నన్ను తప్పించుకుని గదిలోనుండి హాల్లోకి పరుగిడుతున్న ఆ చిన్నదాన్ని చెంగున పొదివి పట్టుకుని బలవంతంగా నా వైపుకు తిప్పుకుని...

తర్వాత ఏమి జరిగిందో తెలియదుగానీ, రైలు బెర్తుకున్న దువ్వ తగిలి జాగ్రదవస్థలోకి వచ్చాను. బొప్పికట్టిన నుదురు ఇంకా అప్పుడప్పుడూ బాధ పెడుతూంది.

ఎదురుగా వున్న సుందరిని చూడటానికి తలయెత్తాను. ఆ దృశ్యం చూడలేకపోయాను ఆ యముడూ ఆమె కలసి మత్తుగా జోగుతున్నారు. నిన్న కోసిన గులాబీలాగుంది ఆమె. మత్తుగా సేవిస్తున్న వాడల్లే కూర్చున్న ఆమె నడుము చుట్టూ చెయ్యివేసి దగ్గరగా లాక్కుని పడుకున్నాడు– అతడు.

నిద్రాభారంతో వున్న కళ్లు మత్తుగా కింపడవంచి, నాజూకుగా సిగరెట్టు పీల్చి మందంగా పొగవదులుతూంది. సగంతిన్న ఆపిల్ పక్కనుంది

నన్ను నేను ఒకసారి గిల్లుకుని చూడు కున్నాను. చుఱుక్కుమంది, మళ్లీ తెల్లవారేవరకు కళ్లు తెరవలేదు, మనసులో శూర్పణఖని గట్టిగా తిట్టాను.

తెల్లవారింది. ఏమీతెలియని వాడల్లే లేచాను. వాళ్ళిద్దరూ దూరంగా పరాయివాళ్ళల్లే కూర్చున్నారు. ఆమె పెదవులకు రంగు పులుముకుంది. పళ్ళు పటపటా కొరుకున్నాను– అలా ఎందుకు చేసానో మరి!

అమె నేను దిగవలసి స్టేషనుకు రెండు మైళ్ళు ముందు వచ్చే స్టేషనులో దిగింది. ఆయన ఇంకా కూర్చునే వున్నాడు.

నేను స్టేషనులో దిగుతూనే ప్లాట్‌ఫారం వైపు చూసాను. వస్తానన్న మిత్రుడు వచ్చాడు. వాణ్ణి క్షేమం అడుగుతూ వుండ గానే నాకు సమాధానం చెప్పకుండానే దిగిన పెద్దవైపు చూస్తూ రెండడుగులు ముందుకు వేసి 'నమస్కారమండి' అంటున్నాడు.

నాతోకలసి ప్రయాణంచేసిన ఆ పెద్దమనిషి గారు ప్రతినమస్కారం చేసినట్లు తలపంకించి అవహేళనగా చూసాడు.

నన్నక్కడే వదిలేసి ఆయన్ను కొంతదూరం సాగనంపి మళ్ళీ నా దగ్గరకువచ్చి...

'సారీ బ్రదర్, ఆయన మా ఎం. పి. గారు, కేంద్ర ప్రభుత్వమువారు యేర్పరిచిన 'సాంఘిక సంక్షేమ కమిటీలో', మెంబరు— నాకు బాగా తెలుసు, అందుకని....' యేదో చెప్తుతున్న మా ఎణ్ణి ఆపి "సాంఘిక సంక్షేమం కమిటీ ఉందోలేదో నాకు తెలి యదు గానీ, ఆయన్ను గురించి నువ్వు నాకేం చెప్పక్కరలేదు—పద" అని అంటున్న నా వంక ఆశ్చర్యంతో చూస్తూ అప్రయత్నంగానే, నన్ననుసరించాడు. నాకు తెలుసు నేను నిజంచెప్పితే వాడికి రుచించదు.

××××××× ××××××


చదవండి ! చదవండి!!

★ సాధన ★

(మాస పత్రిక)

ప్రముగణ భారతీయ రచయితల సమితి

ఆంధ్రప్రదేశ్

విడిప్రతి .25 న.పై.

సాలుచందా రు 3—

అరండేల్‌పేట :: గుంటూరు—

మాదిరి కాపీకై నేడే వ్రాయండి.


# తెలుగు కవులు

శ్రీ బండి నాగరాజు

["గాడిద ! నీవునున్ కవివి కావుగదా? అనుగాన మర్యాదిన్" అనే కవి (శ్రీ ॰ ధుని) ఆ భాగాకం ఈ రచనకు పురికొల్పింది.]

*

గాడిద జూచి, దాని కవిగా భ్రమియించిన తెల్గునాటిలో
ఏడను జూచినన్ కవులె! ఎప్పుడు దీనికి మారులేద? ఎ
వ్వాడయినన్ కవీంద్రుడుగ వర్ధిల్లు, దాని వారుగూడ, ఓ !
వేడిమి ఉన్న చాలును, వివేచనతో పనిలేమ సుంతయున్ !
నలుగురిలోన 'ఆంధ్ర' మనివన్ బలు చుల్కన అయ్యె; నేటికిన్
తెలుగు తనమ్ము నిల్పగలదిట్టలు లెక్కడ ఒక్కచేతి వ్రే
ళుల వయి నుందు రేమో? 'కవులో కవు' లన్న బజారు బేరముల్
నలుగురి నోళ్ల నానుటయె ; లాభము గీభము లేదొకింతయున్ !
బెంగాలీ అనువాదమో, అమర దేవీ దివ్య వాఙ్మాధురీ
భంగుల్ తెల్గు విధత్తున్ గలిపి సంపాదించుటో, లేనిచో
ఆంగ్లేయ ప్రతిపాదితోజ్వల కళాభ్యాసాను సారమ్ములో
రంగుల్ మార్చిన వీ 'పరాయి' సరుకుల్ రమ్యాంధ్ర వాక్యావళుల్ !
ఛందస్సు సరిపోవ సాగించినంతనే తెలుగులో 'కావ్య' మై వెలిగిపోవు
పదుగురన్ వీరొక్కలు పద్యాలు చదివిన 'కవిసింహ' బిరుదమ్ము కౌగిలించు;
సాహిత్య వేత్తల సర్వ సభ్యాడు తిట్టిన 'విమర్శక శిరోమణి' అతండు;
కులము వారిని పెద్దగుంపుగాకూర్చిన సాహిత్య సామ్రాజ్య చక్రవర్తి ;
తోగమైపోయె తెలుగు కవిత్వమన్న, సొగసు కించెను మనసు కాసులనె గోరు;
చేతగా కూరకున్నారా? చెప్పలేము—'నోబెలు బహుమానము' నకే
నోచుకో రు !!
ప్రోత్సాహమిమ్మడు వాడె లేడనుచు వాపోవగ నొక్కండు, నీ
కుత్సాహమిమ్మడు చుంటి వర్ధిల్లుమటంచ చప్పాగ మాటాడుచున్
మాత్సర్యమ్మున బ్రుంగ నొక్కడు, మహామర్యాద పాటించుచున్
ముచ్చుల్ పోలెడు వారలెందరో కవి బ్రువామ్యు లాంధ్రావనిన్ !